షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 228 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 20 జూలై 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 228 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 20 july 2024 PAGES : 8 PRICE : 3/-

# రేవంత్ రెడ్డి ఖబడ్దార్.. మీ పార్టీ మీ పతనం మొదలైంది

**ఆత్మసాక్షిగా చెప్తున్నాం..**







**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 19**

ఇందుకోసం ఎంతకైనా తెగిస్తం డీఎస్సీ పరీక్ష వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటి? ఇక జన్మలో కాంగ్రెస్ కు ఓటు వేయబోమని, ఇతరులెవ్వరినీ ఓటు వేయనియ్యబోమని అల్టిమేటం జారీచేశారు. ఈ మేరకు సీఎం, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరిస్తూ డీఎస్సీ అభ్యర్థులు బుధవారం హైదరాబాద్ లో బహిరంగ లేఖ విడుదల చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయబోమని అభ్యర్థులు ప్రతిజ్ఞ చేశారు. తమ కుటుంబసభ్యులు, బంధువులు కూడా కాంగ్రెస్ కు ఓటెయ్యకుండా ప్రచారం చేస్తామని స్పష్టంచేశారు. 'తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులమైన మేము.. డీఎస్సీ పరీక్ష వాయిదా వేయకుండా, ప్రిపేరయ్యేందుకు తగిన సమయం ఇవ్వకుండా, మా డిమాండ్లను నెరవేర్చకుండా, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోమని, కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని మా కుటుంబసభ్యులు, బంధువుల్లో ప్రచారం చేస్తామని ప్రమాణం చేస్తున్నాం' అంటూ పేర్కొంటూ ప్రకటన విడుదల చేశారు.

**ఇతమిద్ధంగా పేర్లంటూ లేని ఆ లేఖ పూర్తి సారాంశం ఇలా..**

శ్రీయుత

గౌరవనీయులైన

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు నమసరించి తెలియజేయునది.. మేము డీఎస్ డీఎస్సీ స్టూడెంట్స్ గత నెల రోజులుగా డీఎస్సీ పోస్ట్ పోన్ గురించి రోడ్ల మీద ధర్నాలు చేయడం జరుగుతున్నది. మీరు ఇంతవరకు స్పందించడం లేదు. పైగా మా వెనుక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారని చెప్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరినంక ఎవరు మాకు సపోర్ట్ గా ఉన్నది?. మీరు దాటవేయడానికి చెప్పే ముచ్చటని అర్థమవుతున్నది. పోస్టులు అమ్ముకున్నారు అంటున్నారు.

అది ఎంతవరకు నిజమో మీకే తెలియాలి. పరీక్ష పోస్ట్‌పోన్ చేయడం వల్ల మీకు వచ్చే నష్టమేమి టో మాకు అర్థం కావట్లేదు. ఒకటి మాత్రం చెప్తున్నాం. రెండు లక్షల తొంభై వేల మంది డీఎస్సీ రాస్తున్నారు. మీరు 11వేల పోస్టులు వేశారు. రెండు లక్షల తొంభై వేల మందిలో 11వేల మంది మాత్రమే జాబులు కొడతారు. మిగతా నిరుద్యోగులు మీ కాంగ్రెస్ పతనానికి కారకులవుతారు గుర్తుపెట్టుకోండి. ఎగ్జామ్ జరుపాలని మీరు ఫిక్స్ అయ్యారని, పోస్ట్ పోన్ చేయరని మాకు అర్థమవుతున్నది. నీకు, కాంగ్రెస్‌కు ఓటు వేసినందుకు మా చెప్పుతో మేమే కొట్టుకోవాలి. గుర్తుపెట్టుకోండి కాంగ్రెస్ నాయకులారా.. సర్పంచు ఎలక్షన్లు ఉన్నాయి. ఎంపీటీసీ ఉంది.. జడ్పీటీసీ ఎన్నికలున్నాయి. ఏ కాంగ్రెస్ నాయకుడికీ ఓటు వేయం. అడుగడుగునా మీకు అడ్డుపడుతం. ఒక్కొక్క స్టూడెంట్ తలుచుకుంటే ఏమి జరుగుతుందో కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే అర్థమవుతుంది. నిరుద్యోగులు రోడ్లమీద తిరుగుతుంటే సిగ్గు లేకుండా నవ్వుతూ ఫోన్లో ముచ్చట్లు చెప్తున్నారు. మీలాంటి నాయకులను ఎనుకున్నందుకు మమ్మల్ని మేము కొట్టుకోవాలి. ఇక నుంచి చూడండి. మా ఆత్మసాక్షిగా చెబుతున్నాం. జన్మలో కాంగ్రెస్ కు ఓటు వేయం. మా తల్లిదండ్రులను, మా చుట్టాలను, అన్నదమ్ములను కలిసి ప్రతి ఒకరికీ చెప్తాం. కాంగ్రెస్ కు ఓటేస్తే కలిగే నష్టాలపై ప్రచారం చేస్తాం. మా మీద పోలీసులు చేసిన దాడిపై, మా అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు కలిసి రోడ్లమీద చేసిన ధర్నాలకు, ఆందోళనలకు మీరు స్పందించలేకపోయారు. ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి.. గుర్తుపెట్టుకో..! నీ పతనం మొదలైంది. మేము కాంగ్రెస్ వస్తే బాగుపడ్తం అనుకున్నం. చదువుకునే టైం ఇస్తలేరంటే రానురాను మా పరిస్థితి ఏమిటో అర్థమవుతున్నది. నువ్వు డబ్బులే పంచుకో ఏమన్నా చేసుకో..! ఎలక్షన్లలో ఎవ్వరం నీకు ఓటు వెయ్యం. కాంగ్రెస్‌కు ఓటేయనియ్యం. మేము ఇంతవరకు ఏ పార్టీ శ్రేణుల దగ్గరికి పోలేదు. మద్దతు ఇవ్వాలని కూడా అడగలేదు. ఎందుకంటే కాంగ్రెస్ న్యాయం చేస్తదనినమ్మినం. కానీ మీలాంటి మూరు?లను ఎన్నుకున్నందుకు మాకు బాగా బుద్ధి చెప్పారు. డీఎస్సీ పోస్ట్ పోన్ చేస్తేనే లెక లేకపోతే నీ పతనం మొదలైంది చూసుకోండి.


**మీ**

**తెలంగాణ పౌరులైన నిరుద్యోగులు.. డీఎస్సీ అభ్యర్థులు**

## భూకబ్జా దారుల ఆగడాలకు హద్దే లేదా

**పేద ప్రజల భూములు గుంజుకుంటే ఊరుకునేది లేదు**

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జులై 19** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం లాల సాహెబ్ గూడ కు చెందిన దారా పద్మావతి కి చెందిన సర్వే నెంబర్ 344/1 345/1 లో దారా పద్మావతి తన సొంత భూమి లోకి వెళుతుంటే కెఎల్ యూనివర్సిటీకి చెందిన సెక్యురిటి సూపర్వైజర్ సిబ్బంది భూ యజమాని దారా పద్మావతి ని రానివ్వలేదని ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో ఎందుకు ఫిర్యాదు చేశారని కెఎల్ యూనివర్సిటీ సిబ్బంది దారా పద్మావతి కుమారుడు దారం నర్సింగ్ రావు పై భౌతిక దాడి చేస్తూ మా కెఎల్ యూనివర్సిటీ యాజమాన్యం మిమ్మల్ని చంపి మీ ప్రేగులు మెడలో వేసుకోమని అన్నారని మళ్ళోసారి ఇటువైపు వస్తే చంపేస్తామని బెదిరించారని అన్నారు. ఈ కేసు లో యాజమాన్యం పై కాకుండా సిబ్బంది పై కేసు నమోదు చేశారని యాజమాన్యం పై కూడా కేసు నమోదు చేసి ఇప్పటికైనా తమకు న్యాయం చెయ్యాలని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ గతంలో కూడా గాజులరామరం లో విలేకరుల పై రెవెన్యూ అధికారులపై దాడులు జరిగినా కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నేటికి ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కావున కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే బాధితులతో కలిసి కమిషనర్ దగ్గరికి వెళతామని అన్నారు. అదే విధంగా దాడులు చేసిన సిబ్బంది పై దాడులు చేయించిన యాజమాన్యం పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు దారం పద్మావతి దారం నర్సింగరావు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి హరినాథ్ కోశాధికారి సదానంద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ప్లే స్కూల్ తరహాలో అంగన్‌వాడీలు

- 3వ తరగతి వరకు అంగన్‌వాడీల్లోనే విద్యా బోధన..!
- విద్యావేత్తలతో భేటీలో సీఎం రేవంత్..
- పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగింత
- ప్రతీ అంగన్‌వాడీలో విద్యాబోధనకు ఒక టీచర్‌ను నియమించాలనే యోచనలో ప్రభుత్వం
- నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివేలా ప్రణాళికల
- సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు వెళ్లేందుకు విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కల్పించే యోచన



హైదరాబాద్

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో అంగన్‌వాడీలను ప్లే స్కూల్ తరహాలో మార్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని.. మూడో తరగతి వరకు అందులోనే విద్యనందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సచివాలయంలో విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులపై భేటీలో చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ సమస్యలను, విద్యావ్యవస్థలో లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ తీసుకువచ్చారు. అనంతరం సీఎం మాట్లాడుతూ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించినట్లు తెలిపారు. ప్రతీ అంగన్‌వాడీలో విద్యాబోధనకు ఒక టీచర్‌ను నియమించాలనే యోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. మూడో తరగతి వరకు అందులోనే విద్యనందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని - మిగతా 3లో

## కోరుట్ల బిఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు ఆరుగురు కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ లో చేరిక



**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి జులై 19**

కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ తో పాటు ఆరుగురు మున్సిపల్ కౌన్సిలర్ లు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కృష్ణా రావు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్షి రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుగురు కౌన్సిలర్ లు యాటం పద్మ సుజ్జు బాయ్ గంధం గంగాధర్ బద్ది సుజాత మురళి ఫర్హత్ బేగం జిందం లక్ష్మినారాయణ అబ్దుల్ రహీం లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

# విండోస్ సమస్యను పరిష్కరించాం




మైక్రోసాఫ్ట్ విండోస్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా మన దేశంలో 10 బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలపై స్వల్ప ప్రభావం పడిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే ఇది కేవలం స్వల్ప అంతరాయమేనని తెలిపింది. వాటిలో కొన్ని ఇప్పటికే పరిష్కరించినట్లు వెల్లడించింది. విండోస్ సమస్యను పరిష్కరించినట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్‌కు కారణమైన క్రౌడ్ స్ట్రయిక్‌ను వెనక్కి తీసుకున్నట్లు తెలిపింది. దీనికి డిబగ్ రూపొంచామని.. దాంతో సమస్య పరిష్కరమైందని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా శుక్రవారం కంప్యూటర్లలో బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ కనిపించింది. దీంతో సిస్టమ్‌లు షట్ డౌన్ అయి.. రీస్టార్ట్ అయినాయి. క్రౌడ్ స్ట్రయిక్ అనేది ఓ సెక్యూరిటీ సంస్థ.. ఇది విండోస్‌కు అడ్వాన్స్ సెక్యూరిటీ అందిస్తుంది. అయితే బ్లూ స్క్రీన్ ఎర్రర్ సమస్య సైబర్ దాడి కాదని మైక్రోసాఫ్ట్ స్పష్టం చేసింది. క్రౌడ్ స్ట్రయిక్ సంస్థ ఇచ్చిన కొత్త ఆఫ్ డేట్ కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు వివరించింది. అలాగే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలని విషయాన్ని సైతం సోదాహరణగా వివరించింది. మరోవైపు విండోస్‌లో సమస్య ఏర్పడడంతో బ్యాంకులు, విమానయ సంస్థలు, టెలికాం, మీడియా రంగాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఇక ఆన్‌లైన్ సేవలు సైతం స్తంభించాయి. ఇక ఎయిర్‌పోర్ట్‌ల్లో సేవలు నిలిచిపోవడం వల్ల పలు విమానాలు రద్దయ్యాయి. లండన్‌లో స్టాక్ ఎక్స్ఛేంజ్ సైతం పని చేయలేదు. ఆస్ట్రేలియాలో న్యూస్ చానెళ్ల ప్రసారమవుతూ.. ఒక్కసారిగా ఆగిపోయాయి. దీంతో ఆ దేశ ప్రభుత్వం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇక మైక్రోసాఫ్ట్‌పై యాపిల్ సంస్థ అధినేత స్టీవ్ జాబ్స్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఈ సంస్థ విజయవంతమైందన్నారు. అయితే ఆ సంస్థ నాసిరకం ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకు వస్తుందని ఆయన పేర్కొన్నారు. చాలా బ్యాంకుల కీలక వ్యవస్థలు క్లౌడ్‌లో లేవని ఆర్బీఐ పేర్కొంది. కొన్ని బ్యాంకులు మాత్రమే ఈ సేవలను వినియోగిస్తున్నట్లు తెలిపింది. విండోస్ అంతరాయం కారణంగా మన దేశంలో బ్యాంకింగ్ సేవల్లో, విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.

# దేశ చరిత్రలో తొలిసారి...
# షాడో కేబినెట్‌తో నవీన్ పట్నాయక్ సంచలన నిర్ణయం



**భువనేశ్వర్:** ఒడిశా రాజకీయాల్లో ఆసక్తికర సంఘటన! మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ 'షాడో కేబినెట్'ను ఏర్పాటు చేశారు. బీజేపీ ప్రభుత్వం పనితీరును పరిశీలించేందుకు ఆయన ఈ కేబినెట్‌ను ఏర్పాటు చేశారు. పార్టీకి చెందిన 50 మంది ఎమ్మెల్యేలకు ఒక్కో శాఖను అప్పగించారు. ప్రభుత్వం పనితీరుపై షాడో కేబినెట్‌ను ఏర్పాటు చేయడం దేశంలోనే తొలిసారి. ఒడిశాలో బీజేడీ సుదీర్ఘకాలం పాలన చేసింది. మోహన్ మాంఝీ నేతృత్వంలో ఇటీవల కొత్త ప్రభుత్వం ఏర్పడింది.

ఒడిశాను 25 ఏళ్లు పాలించిన మాజీ సీఎం నవీన్ పట్నాయక్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ రాష్ట్రంలో తొలిసారి ఏర్పడిన సీఎం మోహన్ మాంఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి చెక్ పెట్టడంతోపాటు జవాబుదారీని చేసేందుకు 'షాడో క్యాబినెట్' ఏర్పాటు చేశారు. 50 మంది బీజేడీ ఎమ్మెల్యేలకు పలు శాఖలు కేటాయించారు. మాజీ ఆర్థిక మంత్రి ప్రసన్న ఆచార్యకు ఆర్థిక శాఖ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. పరిపాలన, ప్రజా ఫిర్యాదులను ప్రతాప్ దేబ్ పర్యవేక్షిస్తారు. మాజీ మంత్రి నిరంజన్ పూజారి గృహ, ఆహారం, వినియోగదారుల సంక్షేమ శాఖలను పర్యవేక్షిస్తారు. షాడో మంత్రివర్గానికి సంబంధించిన ఒక ఉత్తర్వును ఆ పార్టీ జారీ చేసింది. కాగా, నవీన్ పట్నాయక్ ఏర్పాటు చేసిన ఈ షాడో క్యాబినెట్ ప్రభుత్వ అధికారిక సంస్థ కాదు. అలాగే ఎలాంటి అధికారాలు ఉండవు. జూలై 22 నుంచి ఒడిశా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యలో ప్రభుత్వంలోని ఆయా శాఖల నిర్ణయాలు, విధానాలను నిశితంగా పరిశీలించే బాధ్యతను ఈ షాడో మంత్రివర్గానికి అప్పగించారు. దీంతో అసెంబ్లీలో చర్చ సమయంలో ఆయా శాఖలను పర్యవేక్షించే బీజేడీ ఎమ్మెల్యేలు సంబంధిత మంత్రులను ఎదుర్కొంటారు. తద్వారా సీఎం మోహన్ మాఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి చెక్ పెట్టనున్నారు. మరోవైపు ఒక రాష్ట్రంలో 'షాడో క్యాబినెట్' ఏర్పాటు చేయడం దేశంలోనే తొలిసారి. అయితే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, బ్రిటన్‌లో ప్రతిపక్ష పార్టీలకు 'షాడో క్యాబినెట్' మాదిరి సంస్థాగత వ్యవస్థలు ఉన్నాయి. కెనడాలో షాడో మంత్రి పదవులు కలిగిన వారిని 'ప్రతిపక్ష విమర్శకుడు'గా వ్యవహరిస్తారు. ఇక బ్రిటన్‌లోని షాడో క్యాబినెట్‌లో ఎక్కువ మంది సీనియర్ ప్రతిపక్ష సభ్యులు ఉంటారు. ప్రతి ఒక మంత్రికి ఒక షాడోను నియమిస్తారు. ఆ మంత్రి పనితీరు, అభివృద్ధి విధానాలను వారు అధ్యయనం చేస్తారు. ఆ మంత్రులు తీసుకునే నిర్ణయాలు, చర్యలకు వారిని బాధ్యులుగా చేస్తారు. మాజీ ఆర్థిక మంత్రి ప్రసన్న ఆచార్యకు ఆర్థిక శాఖ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. పరిపాలన, ప్రజా ఫిర్యాదులను ప్రతాప్ దేబ్ పర్యవేక్షిస్తారు. మాజీ మంత్రి నిరంజన్ పూజారి గృహ, ఆహారం, వినియోగదారుల సంక్షేమ శాఖలను పర్యవేక్షిస్తారు. షాడో మంత్రివర్గానికి సంబంధించిన ఒక ఉత్తర్వును బీజేడీ జారీ చేసింది. షాడో కేబినెట్ బాధ్యతలు కలిగిన వారు ప్రభుత్వంలోని ఆయా శాఖల నిర్ణయాలను, విధానాలను నిశితంగా పరిశీలిస్తారు. ఇదేమీ ప్రభుత్వ అధికారిక సంస్థ కాదు. ఎలాంటి అధికారాలు ఉండవు. కేవలం మంత్రివర్గాన్ని ప్రతిపక్షంగా పర్యవేక్షించేందుకు ఈ షాడో కేబినెట్‌ను ఏర్పాటు చేశారు.

# యూపీ ప్రభుత్వంపై ప్రియాంక మండిపాటు

**న్యూఢిల్లీ :** కన్వర్ యాత్ర సాగే మార్గంలో హొటల్ యజమానులు, సిబ్బంది పేర్లు తప్పక ప్రదర్శించాలంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఇది మన రాజ్యాంగంపైన, మన ప్రజాస్వామ్యంపైన, మన సంస్కృతిపైన దాడిగా ఆమె అభివర్ణించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. ఈ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని యోగి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఈ ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కులం, మతం, భాష లేదా మరే ఇతర ప్రాతిపదికన వివక్ష చూపబడదంటూ ప్రతీ పౌరుడికి మన రాజ్యాంగం హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ గుర్తు చేశారు. అయితే యూపీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు మాత్రం సమాజాన్ని కుల, మతాల ఆధారంగా విభజించేలా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. అంతేకాదు.. రాజ్యాంగానికి వ్యతరేకంగా ఈ ఆదేశాలున్నాయన్నారు.



**కన్వర్ యాత్ర ఎప్పుడు ప్రారంభమై.. ఎప్పుడితో ముగియనుంది.**

శివరాత్రి సందర్భంగా శివభక్తులు లేదా కవరియాస్ హరియాణలోని కన్వర్ నుంచి హరిద్వార్ వరకు ఈ యాత్ర చేయనున్నారు. ఆ క్రమంలో ఈ యాత్ర జులై 22న కన్వర్‌లో ప్రారంభమవుతుంది. ఆగస్ట్ 2వ తేదీన హరిద్వార్‌లో ఈ యాత్ర ముగుస్తుంది. పలు రాష్ట్రాల గుండా ఈ యాత్ర సాగనుంది. ఈ నేపథ్యంలో ఈ యాత్ర సాగే మార్గాల్లో ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోనుంది.

అలాగే ఆ మార్గంలో భక్తులు తినే తినుబండారాలకు సంబంధించిన యోగి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అందులోభాగంగా హలాల్ ధృవీకరణతో ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోనేందుకు యోగి ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో యోగి ప్రభుత్వం కన్వర్ యాత్ర సాగే ప్రాంతంలో హొటళ్లు, తినుబండార శాలలు, బేకరీలు తదితర దుకాణాల వద్ద.. ఆ యా యజమానుల పేర్లు ఖచ్చితంగా ప్రదర్శించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఇక యోగా ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలపై ప్రతిపక్షాల నుంచే కాదు.. స్వపక్షంలోని నేతల నుంచి తీవ్ర విమర్శలు అయితే వెల్లువెత్తుతున్నాయి. ఇంకా చెప్పాలంటే.. యూపీలో ఈ సారి జరగనున్న కన్వర్ యాత్ర పెద్ద దుమారం రగిల్చేలా ఉందనే అభిప్రాయం అయితే వ్యక్తమవుతుంది.

# మ్యాన్యువల్ బ్యాకప్ సిస్టమ్‌తో పరిస్థితి చక్కదిద్దుతాం

**న్యూఢిల్లీ**

మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవల్లో అంతరాయంతో దేశ వ్యాప్తంగా ఎయిర్‌పోర్ట్‌లో ఊహించని రీతిలో జాప్యం జరుగుతున్నదని పౌరవిమా న యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రయాణీకులకు అసౌకర్యం కలగ కుండా ఎయిర్‌పోర్ట్‌ల్లో అదనపు సీట్లు, మంచినీటి వసతి, ఆహారం సమకూర్చాలని ఎయిర్‌పోర్ట్ అధికారులు, ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించామని మంత్రి పేర్కొన్నారు. ప్రయాణీకుల ఇబ్బందులు అర్థం చేసుకున్నామని, పాసింజర్లు వీలైనంత త్వరగా సురక్షితంగా ప్రయాణాలు పూర్తిచేసుకునేలా శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ప్రయాణీకులు సంయమనంతో, ఓపికతో సహకరించిన తీరు ప్రశంసనీయమని అన్నారు. మ్యాన్యువల్ బ్యాకప్ సిస్టమ్స్ ద్వారా పరిస్థితిని కొంతమేర చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి తెలిపారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ విండోస్ సేవలకు అంతరాయం ఏర్పడింది. పలు కంప్యూటర్లలో విండోస్-11, విండోస్-10 ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ప్రధానంగా మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సర్వీస్‌తో నడిచే కంప్యూటర్లు,



లాప్‌టాప్‌లలో బ్లూ స్క్రీన్ ఎర్రర్ రావడంతో పలు సేవలు నిలిచిపోయాయి. భారత్ సహా అమెరికా, ఆస్ట్రేలియాతో పలు దేశాల్లో ఈ సమస్య ఉత్పన్నమైంది. ఈ ఎర్రర్ కారణంగా అంతర్జాతీయ స్థాయిలో విమానాలు, బ్యాంకులు, స్టోరేజీ మీడియా సేవలకు అంతరాయం కలుగుతున్నది. ఈ క్రమంలో భారత్‌లో విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. ఇండిగో, స్పైస్‌జెట్, విస్తారా, ఎయిర్ ఇండియా, ఆకాశ ఎయిర్‌లైన్స్ సేవలు స్తంభించాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే, స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ నిలిచిపోయింది.

# కిడ్నీ ముఠా.. గుట్టురట్టు




న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల్లో కిడ్నీలు అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఒక మహిళా డాక్టర్‌తో సహా ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ముగ్గురు బంగ్లాదేశ్ జాతీయులని పోలీసులు తెలిపారు. ఢిల్లీలోని జసోలా విహార్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన కొంత మంది అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రైడ్ చేయడంతో కిడ్నీ రాకెట్ విషయం వెలుగులోకి వచ్చింది. రస్సెల్, రోకాన్, సుమోన్ మియాన్, రతేష్ పాల్ అనే నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, అరెస్ట్ చేసిన వారిని ప్రశ్నించగా మరిన్ని విషయాలు పోలీసులకు తెలిశాయి. బంగ్లాదేశ్‌కు చెందిన నిరుపేదల కిడ్నీల కోసం ఈ ముఠా రూ.4 నుంచి రూ.5 లక్షలు చెల్లిస్తున్నట్లు తెలుసుకున్నారు. కొన్నిసార్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎరగా వేసినట్లు చెప్పారు. వారి పత్రాలను ఫోర్జరీ చేసి కిడ్నీ విక్రయాలకు పాల్పడ్డారని, రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు కిడ్నీలను విక్రయించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. మరోవైపు కిడ్నీ అమ్మకాల రాకెట్ నిర్వహిస్తున్న ఐదు రాష్ట్రాలైన ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు దాడులు చేశారు. ముగ్గురు బంగ్లాదేశ్ జాతీయులతో సహా ఏడుగురిని అరెస్టు చేశారు. పలు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, సిమ్ కార్డులు, నగదు, ఫోర్జరీ పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, అరెస్టైన వారిలో నోయిడా ఆసుపత్రి కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ విజయ కుమారి కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె అక్రమంగా సుమారు 16 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు చెప్పారు. ఆ మహిళా డాక్టర్ ప్రతి కిడ్నీ మార్పిడి కోసం రూ.2 లక్షలు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## న్యాయ విచారణను ఎదుర్కొంటా..
## యూపీఎస్‌సీ చర్యలపై పూజా కేడ్కర్



**న్యూఢిల్లీ:** వరుస వివాదాలపై ఉక్కిరిబిక్కిరి అవుతున్న వివాదాస్పద ఐఏఎస్ పూజా ఖేడ్కర్ తాజాగా యూపీఎస్‌సీ కఠిన చర్యలకు ఉపక్రమించడంపై శుక్రవారంనాడు స్పందించారు. న్యాయవిచారణను ఎదుర్కొంటానని చెప్పారు. యూపీఎస్‌సీ పరీక్ష నిబంధనలను అతిక్రమించేలా నకిలీ పత్రాలతో పూజా ఖేడ్కర్ పరీక్షలను క్లియర్ చేసినట్టు గుర్తించామని యూపీఎస్‌సీ శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. నకిలీ పత్రాలు సమర్పించిన మోసానికి పాల్పడటంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ఆమె యూపీఎస్‌సీ అభ్యర్థిత్వం రద్దుతో పాటు భవిష్యత్తులో మళ్లీ నియామక పరీక్షలు రాయకుండా డిబార్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తూ ఆమెకు షోకాజ్ నోటీసులు పంపామని తెలిపింది. ఖేడ్కర్ యూపీఎస్‌సీ పరీక్షల నిబంధలను అతిక్రమిస్తూ తన పేరు, తల్లిదండ్రుల పేర్లు, ఫోటోగ్రాఫ్, సంతకం, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, అడ్రస్‌కు సంబంధించిన ప్రత్రాలను మార్చడం వంటి మోసపూరిత చర్యలకు పాల్పడినట్టు గుర్తించామని ఆ ప్రకటన పేర్కొంది. కాగా, తనచుట్టూ ముదురుతున్న వివాదంపై పూజా ఖేడ్కర్ శుక్రవారంనాడు స్పందించారు. న్యాయవ్యవస్థ తన పని తాను తాను చేసుకుంటూ వెళుతుందని, అడిగిన అన్నింటికి తాము సమధానమిస్తానని చెప్పారు. 2023 బ్యాచ్ మహారాష్ట్ర క్యాడర్ ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి అయిన ఖేడ్కర్ పుణె కలెక్టర్ కార్యాలయంలో ట్రైనీగా విధులు నిర్వహిస్తూ వివాదంలో చిక్కారు. తనకు ప్రత్యేక అధికారులు, సదుపాయాల కోసం డిమాండ్ చేయడంతో మహారాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఆమెను ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆ క్రమంలోనే యూపీఎస్‌సీకి గతంలో ఆమె సమర్పించిన డిజెబిలిటీ సర్టిఫెకెట్ ఫేక్ అనే ఆరోపణలు వచ్చాయి.

## మహారాష్ట్ర ఎన్నికల్లో షిండే సర్కార్‌ను
## సాగనంపుతాం : కేసీ వేణుగోపాల్

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత అవినీతి సర్కార్‌ను ప్రజ లు సాగనంపుతారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగో పాల్ అన్నారు. ఎంవీఏ సర్కార్‌కు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు పట్టం కడతారని, అవినీతి కాషాయ సర్కార్‌ను మట్టికరిపించేందుకు తాము దృఢ నిశ్చయంతో పనిచేస్తామని చెప్పారు. తాము కలిసికట్టుగా పోరాడుతూ ప్రజల గొంతుకను వినిపిస్తామని అన్నారు. పార్టీ పటిష్టత కోసం ఈరోజు జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలందరూ సుహృద్భావ వాతావరణంలో చర్చించారని తెలిపారు. ఎన్నికల సన్నద్ధత కోసం జరిగిన భేటీలో మహారాష్ట్రలో అవినీతి సర్కార్‌ను పారద్రోలేందుకు పార్టీ శ్రేణుల్లో ఎన్నడూలేని ఉత్సాహం కనిపించిందని తెలిపారు. మహారాష్ట్రలో ఎంవీఏ సర్కార్ కొలువుతీరడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసి ప్రజా సమస్యలపై పోరాటం తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఏక్‌నాథ్ షిండే సర్కార్ సహజసిద్ధమైన ప్రభుత్వం కాదని, రానున్న ఎన్నికల్లో షిండే సర్కార్‌కు నూకలు చెల్లుతాయని, ఎంవీఏ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని కేసీ వేణుగోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆదాయంలో బీఆర్ఎస్ టాప్,
## ఖర్చులో రెండో స్థానంలో వైసీపీ

2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక ఆదాయంతో ప్రాంతీయ పార్టీల్లో బీఆర్ఎస్ టాప్‌లో నిలిచింది. రూ.737.67 కోట్ల ఆదాయంతో బీఆర్ఎస్ అగ్రస్థానంలో నిలిచింది. ఖర్చులో మాత్రం పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ రూ.181.18 కోట్లతో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రూ.79.32 కోట్లతో వైసీపీ నిలిచింది. రూ.57.47 కోట్ల ఖర్చుతో బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రూ.52.62 కోట్లతో డీఎంకే, రూ.31.41 కోట్లతో సమాజ్‌వాది పార్టీ ఉంది. ప్రాంతీయ పార్టీల ఆదాయ, వ్యయాలపై ఏడీఆర్ నివేదికను సిద్ధం చేసింది. ఏడీఆర్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 57 ప్రాంతీయ పార్టీలలో 39 పార్టీల ఆదాయ, వ్యయ నివేదికలను వెల్లడించింది. ఆదాయంలో బీఆర్ఎస్ తర్వాత టీఎంసీ రూ.333.45 కోట్లతో రెండో స్థానంలో నిలిచింది. డీఎంకే రూ.214.35 కోట్లతో మూడో స్థానంలో, ఉంది.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా

-మొదటిపేజీ తరువాయి

అధికారులతో ఈరోజు(శుక్రవారం) సమావేశం అయ్యారు. ప్రముఖ విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళి, పలువురు రిటైర్డ్ ఐఏఎస్? అధికారులు హాజరయ్యారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది.

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఢిల్లీ, హర్యానా తరహాలో తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీకి ముసాయిదాను అధికారులు సిద్ధం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ముసాయిదాలోని అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో సర్టిఫికేషన్ కోర్సులు, డిప్లొమా కోర్సులకు సంబంధించి సీఎం, డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు.

కోర్సుల విషయంలో డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. యూనివర్సిటీ సంస్థాగత నిర్మాణంపై పలు కీలక సూచనలు చేశారు. శిక్షణ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి ముందుగానే వివిధ కంపెనీలతో చర్చించాలని సూచించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిధుల విషయంలో రాజీపడొద్దని సీఎం సూచించారు. పూర్తిస్థాయి ముసాయిదా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

ఢిల్లీ, హర్యానా తరహాలో తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీకి ముసాయిదాను అధికారులు సిద్ధం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే స్కిల్ యూనివర్సిటీ బిల్లు పెట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ముసాయిదాలోని అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో సర్టిఫికేషన్ కోర్సులు, డిప్లొమా కోర్సులకు సంబంధించి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

కోర్సుల విషయంలో డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. యూనివర్సిటీ సంస్థాగత నిర్మాణం పైనా కీలక సూచనలు చేశారు. శిక్షణ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి



అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఇందుకు సంబంధించి ముందుగానే వివిధ కంపెనీలతో చర్చించి... ఒప్పందాలు కుదుర్చుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించి నిధుల విషయంలో మాత్రం రాజీపడవద్దన్నారు. మార్పులు, చేర్పులతో పూర్తిస్థాయి ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు.

రేపు బాధ్యతలు స్వీకరించనున్న కేశవరావు

కాగా.. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా మాజీ ఎంపీ కే శవరావు రేపు(శనివారం) బాధ్యతలు స్వీకరించనున్నారు. సెక్రటేరియట్‌లో బాధ్యతలను కేశవరావు స్వీకరించునున్నారు. ఇటీవలే కేశవరావును ప్రభుత్వ సలహాదారుగా రాష్ట్ర సర్కార్ నియమించిన విషయం తెలిసిందే.

ఈ యూనివర్సిటీలో నిర్వహించే కోర్సులు, వాటి వ్యవధి, నిర్వహణకు అవసరమయ్యే మౌలిక వసతులు, నిర్వహణకు అవసరమయ్యే నిధులు, వివిధ కంపెనీల భాగస్వామ్యంపై పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. కొత్త యూనివర్సిటీకి 'తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ' అని పేరు పెట్టాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో యూనివర్సిటీ నెలకొల్పనున్నారు. లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తి ఉండేలా ఏర్పాటు చేయాలని నిర్ణయం నిర్ణయించారు. మూడు, నాలుగేళ్ల కాల వ్యవధి ఉండే డిగ్రీ కోర్సులతో పాటు ఏడాది డిప్లొమా, మూడు నుంచి నాలుగు నెలల వ్యవధి ఉండే సర్టిఫికెట్ కోర్సులను ఇందులో నిర్వహించనున్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న వివిధ రంగాలు, పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ఎంపిక చేశారు. మొత్తం ఇందులో 17 రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్, బ్యాకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ అండ్ గేమింగ్ కామిక్స్ రంగాల కోర్సులను మొదట ప్రవేశపెట్టనున్నారు. ప్రతి కోర్సును సంబంధిత రంగంలో పేరుపొందిన కంపెనీ భాగస్వామ్యం ఉండేలా అనుసంధానం చేస్తారు. అందుకు సంబంధించి ప్రభుత్వం ఆయా కంపెనీలతో ఎంఓయూ చేసుకోనుంది. ఇక తొలి ఏడాది 2వేలమందితో ప్రారంభించి, క్రమంగా ఏడాదికి 20వేల మందికి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ క్యాంపస్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రాంతీయ ప్రాంగణాలు (శాటిలైట్ క్యాంపస్) ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా చర్చించారు. ఎక్కువగా హైదరాబాద్ క్యాంపస్‌లో చేరేందుకు పోటీపడే అవకాశం ఉంటుందని.. ఈ క్రమంలో హైదరాబాద్‌లోనే శిక్షణ అందించేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ఈఎస్సీతో పాటు న్యాక్ క్యాంపస్ ఉపయోగించుకోవాలని, అవసరమైన మౌలిక వసతి సదుపాయాలుండే వివిధ ప్రాంగణాలను గుర్తించాలని సూచించారు. భూదాన్ పోచంపల్లిలోని స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లోని సదుపాయాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు.

# కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం..

-మొదటిపేజీ తరువాయి

అభిప్రాయాలను తీసుకుంటున్నామన్నారు.

రైతు భరోసాకు కేటాయించిన నిధులను రుణమాఫీ కోసం ఖర్చు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారని... వారికి రైతు భరోసా, రైతు రుణమాఫీకి తేడా తెలియదా? అని ప్రశ్నించారు. అలాంటి వారు పాలన ఎలా చేశారో చెప్పాలన్నారు. కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు ప్రస్తావన తీసుకు వచ్చామన్నారు. కానీ రేషన్ కార్డు ఉన్నవాళ్లకే రుణమాఫీ ఇస్తారని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రుణమాఫీపై ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు.

కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం.. మంత్రుల ఫైర్

కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. జాతీయ పార్టీ పేరుతో రాష్ట్రాలతో గొడవలు పెట్టుకుందని విమర్శించారు. కేంద్రం నుంచి సరైన నిధులు తేలేక పోయారని మండిపడ్డారు. వాస్తవాలను బీఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని ఫైర్ అయ్యారు. ఈరోజు(శుక్రవారం) కరీంనగర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌ను వారే కూల్చుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రుణమాఫీకి రూ.31 వేల కోట్లు కేటాయించాం: శ్రీధర్ బాబు

రైతు రుణమాఫీపై కేంద్రమంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పుడు మాట్లాడుతున్నారని, కానీ గతంలో ఎప్పుడైనా మాట్లాడారా? అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. రైతులకు మంచి చేసేందుకు తాము ముందుకు వస్తే విమర్శలు గుప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ.31 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. రైతు భరోసాకు సంబంధించి రైతులు ప్రస్తావించిన అంశాన్ని వ్యవసాయ అధికారులు నమోదు చేసుకున్నట్లు చెప్పారు.

రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తాం: మంత్రి ఉత్తమ్

రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు. కేసీఆర్ చేసింది పదేళ్లల్లో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమిదే.. : మంత్రి తుమ్మల

పెద్దపల్లి: గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఈరోజు(శుక్రవారం) మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు గైడ్ లైన్స్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇన్నాళ్లు రుణమాఫీపై పెద్ద చర్చ సాగింది. ఎప్పుడు ఇస్తారు. ఎవరికి ఇస్తారు. విధివిధానాలు ఏంటనే అనుమానాలు ప్రజల్లో ఉండేవి. అయితే మూడు రోజుల క్రితం విధివిధనాలు ఖరారు కావడంతో ఇప్పుడు అందరి ఫోకస్ మరో ప్రభుత్వం పథకంపై పడ్డాయి. అదే ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హతలు ఏంటీ ప్రభుత్వం తీసుకొచ్చే విధివిధానాలు ఏంటనే అంశంపై విస్తృతంగా చర్చ నడుస్తోంది. అయితే ఈ విషయంలో లబ్ధిదారుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని మాట గట్టిగా వినిపిస్తోంది. ఇంటి విస్తీర్ణం 400 ఎస్‌ఫ్‌టీకి ఏమాత్రం తగ్గకుండా ఉండేలా రూల్స్ ఫ్రేమ్ చేయాలని భావిస్తోంది. ప్రస్తుతానికి కనీసం 60 చదరపు గజాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయనుంది. ఇందులో హాల్, కిచన్, మరుగుదొడ్డి, ఒక బెడ్‌రూం ఉండేలా ప్లాన్ చేయనున్నారు. రుణమాఫీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇళ్ల నిర్మాణాలపై విధివిధానాలు ఖరారు చేయనున్నారు. ఇప్పటికే దీనిపై ప్రభుత్వం ఇతరరాష్ట్రాల్లో ఉన్న ఇళ్ల నిర్మాణల పాలసీలను పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకుంది. ప్రత్యేక అధికారుల బృందం అక్కడ అధ్యయనం చేసి వచ్చారు. అయితే ఏ రాష్ట్రంలో కూడా ఇళ్ల నిర్మాణం ఖర్చు మొత్తం ప్రభుత్వం భరించడం లేదని... కొంతమాత్రమే ఇస్తున్నాయని నివేదికలో అధికారులు



వెల్లడించారు. తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీంతో ఇప్పుడు కట్టించబోయే ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే అమలు అవుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో 300 ఎస్ఎఫ్‌టీ కంటే తక్కువ ఉన్న ఇళ్లకు నిధులు మంజూరు చేయడం లేదు. దాన్ని కంటే ఎక్కువ ఉంటేనే నిధులు ఇస్తున్నారు. అందుకే రేవంత్ సర్కారు 400 చదరపు అడుగులను బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ పేరుతో 560 ఎస్ఎఫ్‌టీ స్థలంలో ఇళ్లు నిర్మించి ఇచ్చింది. అలాంటివి లబ్ధిదారులకు నిర్మించి ఇవ్వాలంటే ప్రభుత్వంపై ఆర్థిక భారం భారీగా పడనుంది. అందుకే కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రజల అభిప్రాయం ప్రకారం మధ్యస్తంగా విధివిధానాలు ఖరారు చేయనున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఒకే విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రావడం ఆలస్యమవుతుందని భావించే వాళ్లు సొంతగా నిర్మించుకోవచ్చని కూడా చెప్పనుంది. గతంలో ఒకసారి ప్రభుత్వ ఇళ్ల పథకంలో లబ్ధి పొందిన వాళ్లు కూడా మరోసారి దరఖాస్తులు చేసుకున్నారు. అలాంటి వారు మొన్నటి ప్రజాపాలన కార్యక్రమంలో 80 లక్షలపైగా దరఖాస్తులు సమర్పించారు. అలాంటి వారిని ఈస్రి తప్పించాలని భావిస్తున్నారు. ఒకే గదిలో ఉంటున్న వారిని అనర్హులుగా ప్రకటిస్తారు. విశాలంగా ఉండి పైకప్పు పక్కా నిర్మాణం కాకపోతే మాత్రం వారు అర్హులు అవుతారు. అయితే ఇంకా ఇది ఫైనల్ కాదని మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## విద్యార్థులు ఆందోళన చెందొద్దు.. అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి



గత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే లక్షలాది కుటుంబాలు స్థిరపడేవని అన్నారు. సీఎల్పీ నేతగా తాను, పీసీసీ అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులు లేవనెత్తిన అంశాలనే తమ పార్టీ ఎన్నికల ఎజెండాగా చేసుకున్నామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారిన.. తెలంగాణ బిడ్డలకు ఎంత త్వరగా ఉద్యోగాలు ఇస్తే అంత మంచిదని.. ఎన్నికల్లో హామీ ఇచ్చామని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఆలస్యం చేస్తే ప్రభుత్వానికే జీతాల భారం తగ్గుతుందని.. కానీ తాము అలా ఆలోచించడం లేదని తెలిపారు.

**విద్యా వ్యవస్థను సమూలంగా మార్చాలి..**

"మా బిడ్డలు స్థిరపడాలి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నాం. విద్యా వ్యవస్థను సమూలంగా మార్చాలని వేగంగా అడుగులు వేస్తున్నాం. బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి.. కేసుల పాలైతే మీరే నష్టపోతారు.. కొందరు వారి లాభాల కోసం చేసే ప్రయత్నాల్లో మీరు ఇబ్బందులు పడొద్దు. కొద్ది రోజుల్లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నాం. అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తున్నాం.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోటీ పరీక్షలకు ఉచితంగా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తాం. పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు దేశంలోనే ఉన్నతమైన సబ్జెక్టు నిపుణులను అందుబాటులోకి తీసుకువస్తున్నాం" అని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

**ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తాం**

"హైదరాబాద్ కేంద్రంగా ఆన్‌లైన్‌లో పాఠాలు బోధిస్తారు. ప్రిపేర్ అయ్యేవారు ఆయా కేంద్రాల నుంచి ఆన్‌లైన్‌లోనే ప్రశ్నలు వేయొచ్చు. అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఇకనుంచి అశోక్ నగర్‌లో ఐదు రూపాయల భోజనంతో ఇబ్బంది పడాల్సిన పనిలేదు. నిరుద్యోగులు చెప్పిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తాం, మీరు మా బిడ్డలు.. రాష్ట్ర సంపద.. మీ మేథస్సు వృథా కావద్దనేదే ప్రభుత్వం ఆలోచన. ఇందిరమ్మ ప్రభుత్వం నూటికి నూరు శాతం మీ సమస్యలు విని పరిష్కరిస్తుంది. గ్రూప్ 2 అభ్యర్థులతో మాట్లాడి సమస్య పరిష్కరించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు" అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ప్లే స్కూల్ తరహాలో అంగన్‌వాడీలు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు వెళ్లేందుకు విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కల్పించే యోచన చేస్తున్నట్లు తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగిస్తామని.. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. దశలవారీగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలకు డెవలప్‌మెంట్ గ్రాంట్స్ కేటాయించాలని విద్యావేత్తలు కోరగా.. విద్యా, వ్యవసాయరంగ సమస్యల పరిష్కారానికి త్వరలో కమిషన్లను వేయనున్నట్లుగా వివరించారు.

## అభ్యర్థులకు అలర్ట్.. గ్రూప్-2 పరీక్షలు వాయిదా..

-మొదటిపేజీ తరువాయి




నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

పరీక్షలు ఎందుకు వాయిదా వేశారంటే..

2022డిసెంబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్‌పీఎస్సీ 783 గ్రూప్-2పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే అప్పట్నుంచి పలు కారణాలతో పరీక్షలు వాయిదా పడుతూ వస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పరీక్షలు నిర్వహిస్తారని అభ్యర్థులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. దీనికి అనుగుణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరీక్షల నిర్వహణకు తేదీలు ప్రకటించింది. దీంతో పాటు ఖాళీగా ఉన్న డీఎస్సీ పోస్టుల్లో నియామకాలు చేసేందుకు సైతం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఈ రెండు పరీక్షల మధ్య వ్యవధి ఒక్క రోజు మాత్రమే ఉండడంతో అభ్యర్థుల నుంచి ఒక్కసారిగా తీవ్ర వ్యతిరేకత వచ్చింది. జులై 18నుంచి ఆగస్టు 5వరకు డీఎస్సీ పరీక్షలు ఉండగా.. ఆగస్టు 7, 8తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఉన్నాయని దీంతో తాము నష్టపోతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వేలమంది నిరుగ్యోదులు తేదీలు మార్చాలంటూ రోడ్లపైకి ఎక్కారు. సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా పెద్దఎత్తున ధర్నాలు చేశారు.

**నిరుద్యోగులతో చర్చలు..**

ఈ అంశంపై ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మానవతారాయ్ తదితరులు నిన్న(గురువారం) రోజున నిరుద్యోగులతో సమావేశం నిర్వహించారు. వారితో పలు అంశాలపై చర్చించారు. అభ్యర్థుల అభ్యర్థన సమంజసంగానే ఉందని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీకువెళ్తామని ఎంపీ, ఎమ్మెల్యే వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో అధికారిక నిర్ణయం వెలువడే అవకాశం ఉందని వారు చెప్పారు. అయితే గ్రూపు-1 ప్రిలిమనరీ పరీక్షలో 1:100ఎంపిక సాధ్యం కాదని తేల్చి తెలిపారు. దాని వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అభ్యర్థులకు చెప్పారు. అనంతరం విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం జరిగిన మరుసటి రోజే గ్రూప్-2పరీక్షలు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. పరీక్షలు వాయిదా పడడంతో డీఎస్సీ, గ్రూప్-2పరీక్షలు రాసేందుకు తగిన సమయం దొరికిందంటూ అభ్యర్థులు తెగ సంబరపడిపోతున్నారు.

## పాత బస్తీ బోనాల బందోబస్తు ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సమీక్ష



**హైదరాబాద్ :** పాత బస్తీలో జరిగే బోనాలకు వెయ్యి మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం, అక్కన్న మాదన్న దేవాలయాలను ఆయన శుక్రవారం సందర్శించారు. అనవాయితీగా వస్తున్న ఆయల శిఖర పూజ, ధ్వజారోహన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నానని, శిఖర పూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మెహ్రా ట్రాఫిక్ డీసీపీ ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 19:** మెట్ పల్లి శాస్త్రి చౌరస్తా లో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రైతు నాయకుల సమక్షంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసి న సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హాజరైన రైతులు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణలోని రైతుల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏక మొత్తంలో రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో పూర్తవుతుందని ఇప్పుడు లక్ష రూపాయలు రుణ మాఫీ చేశారని ఏ రాష్ట్రంలో లేదని ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని అన్నారు ఈ రుణమాఫీ వల్ల ఎందరో పేద రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి



రాంప్రసాద్ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ సాయి రెడ్డి అమ్ముల లక్ష్మణ్ గాదే రాజిరెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బుర్ర మహేందర్ గౌడ్ పొట్ట రాజేశ్వర్ పొట్ట ప్రేమ్ కుమార్ వంగ వేణు సంతోష్ రెడ్డి షకీల్ చరణ్ రమేష్ జాకీర్ ఆనందు కైలాస్ లక్ష్మణ్ శంకర్ గౌడ్ కంబ సురేష్ శివ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ రైతు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మరిపెడ మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి...!

**వేగవంతం గా పనులు పూర్తి చేయాలి**

**ఎంపీడీవో ఎం రామారావు**


**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి జూలై 19:** మరిపెడ మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల నివారణ చర్యలు తీసుకోవాలని మరిపెడ ఇంచార్జి ఎంపీడీవో ఎం రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గాలి వారి గూడెం అబ్బాయి పాలెం తదితర గ్రామ పంచాయతీలలో ఆయన పర్యటించి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని పిచ్చి మొక్కల తొలగింపు చేసుకోవాలని మంచినీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అవసరమైనంత బ్లీచింగ్ పౌడర్ ను అందుబాటులో ఉంచుకోవాలని దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. మల్టీ పర్పస్ వర్కర్స్ ఈ సీజన్ లో నిరంతరం గ్రామ పంచాయతీకి అందుబాటులో ఉండాలని ఎలాంటి ప్రమాదాలు సంభవించినా వెంటనే స్పందించే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని




తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ ఉద్యోగులందరినీ భాగస్వామ్యం చేసుకొని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఉన్న సిబ్బంది తండాలు వివిధ కాలనీలు తిరిగి ప్రజలకు మందులు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీలక్ష్మి కారో బార్ యాదగిరి ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి ఎఎన్ఎం బోడ విజయ గ్రామస్థులు ఒంటి కొమ్ము దేవేందర్ రెడ్డి జిన్నా లచ్చయ్య ఆశా కార్యకర్తలు రహేళ మాధవి గ్రామ స్థాయి ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక రాష్ట్రమే ఆ రెండూ పార్టీలకు ఊపిరి

**వరంగల్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ ఉద్యమం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో రాజకీయ పార్టీ పెట్టుకుని ఆయన పోరాడారు. పిడికెడు మందితో ఉద్యమం ప్రారంభించి సకల జనుల మద్దతుతో రాష్ట్రం సాధించానని ఆయన చెబుతూ ఉంటారు. నిజంగానే ఆయనకు మద్దతుగా మొదట్లో ఏ రాజకీయ పార్టీ లేదు. ఉద్యమం ఊపందుకున్న తర్వాత తప్పనిసరిగా చాలా పార్టీలు మద్దతు ప్రకటించాయి కానీ.. మజ్లిస్ పార్టీ మాత్రం .. ప్రత్యేక తెలంగాణ వద్దే వద్దని వాదించారు. అంతగా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలనుకుంటే రాయలసీమను కూడా కలుపుకోవాలని సూచించింది. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్రణబ్ ముఖర్జీ కమిటీకి అదే చెప్పారు. మజ్లిస్ ప్రధాన అభ్యంతరం ప్రత్యేక రాష్ట్రం అంటూ ఏర్పడితే ఖచ్చితంగా బీజేపీ బలపడుతుందనే. ఆ అభ్యంతరాలను పెద్దగా పరిగణనలోకి తీసుకోని కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించింది. ఇప్పుడు మజ్లిస్ చీఫ్ అంచనాలు నిజమవుతున్నాయి. ఎలా అంటే చివరికి రాష్ట్రం కోసం పోరాడిన బీఆర్ఎస్ పార్టీ కూడా బీజేపీలో కలిసిపోయేందుకు రెడీ అవుతోందని ఆయన కూడా నమ్ముతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ ఎప్పుడూ బలమైన పాత్ర పోషించలేదు. పొత్తులు పెట్టుకున్నప్పుడు మాత్రం ఉనికిని ఘనంగా చాటేది. కానీ సొంతంగా ఎప్పుడూ పెద్దగా సీట్లు సాధించింది లేదు. పొత్తులు లేనప్పుడు అతి కష్టం మీద కిషన్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యేగా గెలిచేవారు. టీడీపీతో పొత్తులు పెట్టుకున్నప్పుడు ఆ పార్టీ 1998లో నాలుగు, 1999లో ఏడు లోక్ సభ సీట్లను గెల్చుకుంది. పొత్తులు లేనప్పుడు 2004, 2009లో ఒక్క సీటు కూడా రాలేదు. ఓటు బ్యాంక్ కూడా మూడు శాతం కన్నా దిగువ ఉంది. 2009లో ఒంటరిగా పోటీ చేసి 2.84 శాతం ఓట్లనే తెచ్చుకుంది. అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బలమైన నేతలు ఉన్న కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం తప్ప మిగతా ఎక్కడా ప్రభావం చూపించలేదన్నమాట.




రాష్ట్ర విభజన అంటూ జరిగితే ప్రాంతీయ పార్టీగా ఉన్న టీడీపీకి భారీగా నష్టం జరుగుతుందని బీజేపీ బలపడుతుందని అంచనా వేశారు. అయితే టీడీపీ బలహీనపడటానికి బీజేపీ బలపడటానికి సంబంధం లేదు. టీడీపీకి నాయకత్వ సమస్య వస్తుంది.. ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ప్రత్యామ్నాయంగా మారుతుంది. కానీ బీజేపీ బలపడటానికి మాత్రం కారణం.. మజ్లిస్ చీఫ్ ఓవైసీ భయపడిన కారణాలే. ముస్లిం జనాభా తెలంగాణలో ఎక్కువే. బీజేపీ రాజకీయాలు ఆ వ్యూహాల చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. రాష్ట్రం ఏర్పడిన మొదటి సారి జరిగిన ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ పోటీ చేసింది. ఆ పార్టీది మైనర్ పార్టనర్ హోదాలే. అత్యధిక స్థానాల్లో టీడీపీ పోటీ చేసింది. 46 చోట్ల బీజేపీ పోటీ చేసి ఐదు సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. 2018 నాటికి ఒంటరిగా పోటీ చేసి ఒక్క స్థానానికే పరిమితమయింది. 2023లో ఎనిమిది సీట్లకు పెరిగింది. కానీ లోక్ సభ ఎన్నికల్లో మాత్రం ఘనమైన విజయాలు సాధించింది. 2019లో 19 శాతం ఓటు షేర్ తెచ్చుకుంటే.. 2024లో 35 శాతానికి పెంచుకుంది. టీడీపీ పూర్తిగా పోటీ చేయలేని పరిస్థితుల్లోకి రాగా.. బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పరిమితమయింది. ఇప్పుడు తెలంగాణ బీజేపీ .. హాట్ ఫేవరేట్. కాంగ్రెస్ తర్వాత స్థానం ఆ పార్టీదే. బీఆర్ఎస్ పార్టీ మజ్లిస్ తో పొత్తులు పెట్టుకోవడం లేదా విలీనం అవ్వడం అన్న అంశాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని ఢిల్లీలోనూ విస్తృంగా ప్రచారం జరుగుతోంది.

## సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి - డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జులై 19:** కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మహాదేవ పూర్ ఎస్సై కె పవన్ కుమార్ శుక్రవారం మహాదేవ పూర్ పోలీస్ స్టేషన్ నందు మహాదేవ పూర్ గ్రామానికి చెందిన రోడ్డు మీద గల దుకాణదారులతో ప్రైవేటు సంస్థల నిర్వాహకులతో సమావేశమయ్యారు. సందర్భంగా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అందరూ తమ తమ షాపుల ముందు మరియు సంస్థల్లో రోడ్ల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తద్వారా దొంగతనాలను నివారించడం సాధ్యమవుతుందని ఏదైనా దొంగతనం జరిగినప్పుడు నేరస్తుడిని వెంటనే గుర్తించడంలో తోడ్పడుతాయని సీసీ కెమెరాలు పెట్టించడమే కాకుండా వాటి పనితీరు వాటి నిర్వహణను కూడా చూసుకోవాలి అని తెలిపారు.

## రైతుల రుణమాఫీ పై రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన భాస్కర వెంకటరమణ



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జులై 19:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని రైతులకు రుణమాఫీ పట్ల మహాదేవ పూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులను రైతు రుణమాఫీ కే వినియోగించాలని ఆ డబ్బులను రైతులకు సంబంధించిన అప్పులకు మళ్లించ కూడదని బ్యాంకర్లను కొరారు. రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలను మంజూరు చేయాలని లోన్ లు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దని కోరారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకర్లను కోరారు. ఎన్నికల్లో రుణ మాఫీ హామీని ప్రకటించిన రాహుల్ గాంధీ కి రుణ మాఫీ అమలు చేసి నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు మంత్రి వర్గానికి అభినందనలు తెలుపుతున్నాను. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో నిలిచిపోయే రోజు అని దేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తం ఒకేసారి కావడం ఓ చరిత్ర అని అన్నారు కార్పొరేట్ బ్యాంకింగ్ సెక్టార్ లో లోన్ లు ఇంత పెద్ద మొత్తంలో ఒకే సారి రికవరీ కాలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం అన్నారు. రుణమాఫీ పథకం అమల్లో బ్యాంకర్ల సహకారం రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందన్నారు రైతులు ఇబ్బంది పడకుండా బ్యాంకర్లు చూడాలని చిన్నచిన్న పొరపాట్లు కూడా జరగకుండా చూసుకోవాలని సూచించారు ఇది పండుగ రోజు పండగల రుణమాఫీ జరగాలని అన్నారు

## కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడిన ఓ కసాయి తండ్రి




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 20:** కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రి తాగిన మత్తులో కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడ్డ సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి (36) బతుకుతెరువు కోసం కుటుంబంతో సహా హైదరాబాద్ నగరానికి వచ్చి మేడిపల్లిలోని సాయి నగర్ కాలనీలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలం క్రితమే తన భార్య వదిలి వెళ్లడంతో తల్లి కూతురుతో కలిసి ఉంటున్నాడు. తన (12) ఏళ్ల కూతురిని చదివించడం భారంగా ఉండడంతో హాస్టల్ లో ఉంచి చదివిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితమే కూతురుకి జ్వరం రావడంతో ఇంటికి తీసుకువచ్చాడు. ఇంట్లో తల్లి లేని సమయంలో మద్యం మత్తులో ఉన్న అతను కన్న కూతురు అని చూడకుండా లైంగిక దాడికి పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నాడు. అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసారు.

## అడ్డ గూడూరు 3వ అంగన్ వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్ వాడి బాట లో అక్షరాభ్యాసం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జులై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో 3వ అంగన్ వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా లొడంగి పద్మ వెంకన్న ల కుమారుడు యశ్వంత్ కు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్ వాడి టీచర్ మల్లమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మల్లమ్మ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్ వాడి లో చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న ఈ సదుపాయాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు తల్లులు పిల్లలు అంగన్ వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS,
FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: